www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 28 | డిసెంబర్ | 2024



## స్ఫూర్తి నింపిన ప్రదర్శన, కవాత్

**-ఉద్యమ వారసత్వాన్ని కొనసాగిద్దాం**
**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం ఖమ్మంలో నిర్వహించిన ప్రదర్శన, కవాత్ స్ఫూర్తిని నింపాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. శుక్రవారం సిపిఐ జిల్లా సమితి పక్షాన సురేష్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రదర్శనకు జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది తరలి వచ్చారని సురేష్ తెలిపారు. ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో భారీ ప్రదర్శనను

మిగతా 2లో..

## మాట నిలబెట్టుకుంటారా..?



**-పేదలను గుర్తించేదెలా..?**
**-మరికొంతకాలం వాయిదా..?**

**ప్రజాపక్షం/ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 28న రాష్ట్ర ప్రభుత్వం పేదల ఖాతాల్లో తొలి దఫా ఆరువేల రూపాయలు జమ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. పేదల ఖాతాల్లో తొలి దఫా ఆరువేల రూపాయలు జమ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక జరగక పోవడంతో ఎవరి ఖాతాల్లో నగదు జమ చేస్తారన్నది తీవ్ర చర్చనీయాంశమైంది. పేదలు అంటే భూమి లేని వారా అదే ప్రాతిపదికగా తీసుకుంటే భూమి లేని ధన వంతులు చాలా మంది ఉన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన వారి ఖాతాల్లో జమ చేస్తారని మరో ప్రచారం జరుగుతుంది. అదే నిజమైతే 15 ఎకరాలు ఉన్న

మిగతా 2లో..

## పకడ్బందీగా సర్వే నిర్వహణ

**-దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలి**
**-ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని మోతీనగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు

మిగతా 2లో..

## నేడు ఎన్‌డి పార్టీల కలయిక

**-హైదరాబాద్‌లో ఐక్యత సభ**




**ప్రజాపక్షం/ఖమ్మం :** రెండు పార్టీలుగా విడిపోయి పని చేస్తున్న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీలు నేడు విలీనం కానున్నాయి. విలీన సభను హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. సిపిఐ(ఎంఎల్) దశాబ్ద కాలంలో మూడు వర్గాలుగా చీలి పోయింది. ఒకప్పటి చంద్ర పుల్లారెడ్డి వర్గం నుంచి సిపిఐ(ఎంఎల్) పైలా వాసుదేవరావు వర్గంగా ఉన్న సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథాగా మారింది. అక్కడి నుంచి అనేక పరిణామాల తర్వాత సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీగా మార్పు చెందింది. ఇల్లందు ప్రాంతంతో పాటు రాష్ట్రంలోని పరిమితమైన ప్రాంతాలలో గట్టి బలం కలిగిన ఎన్డి దశాబ్ద కాలంగా పలు మార్లు చీలింది. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నుంచి అదే పేరుతో రెండు రాజకీయ పార్టీలుగా చీలి పోయింది. ఒకటి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాయలగా, మరొకటి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గంగా విడిపోయింది. చంద్రన్న వర్గానికి రాష్ట్ర కార్యదర్శిగా సాధినేని వెంకటేశ్వరరావు పని చేస్తున్నారు. ఏమి జరిగిందో కానీ రాయల వర్గంలో మరో చీలిక తప్ప లేదు. డివి, పోటు రంగారావు తదితరులు సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథాగా మారగా ఖమ్మంజిల్లాతో సంబంధాలు ఉన్న గాదె మాధవరెడ్డి (దివాకర్), పుల్లయ్య, ఝాన్సీ, ఆవునూరి మధు తదితరులు సిపిఐ(ఎంఎల్) చీలిక వర్గానికి నాయకత్వం వహించారు. సిపిఐ(ఎంఎల్) ఆర్ఐ, పిసిసి సిపిఐ(ఎంఎల్) పార్టీలతో కలిసి సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్‌గా ఆవతరించింది. ప్రస్తుతం మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మం జిల్లాకు చెందిన పోటు రంగారావు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. కమ్యూనిస్టు

మిగతా 2లో..

## ఊపందుకున్న ముక్కోటి పనులు


(ఫైల్)

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల పనులు చకచకా జరుగుతూ చివరి అంకానికి చేరుకున్నాయి. రూ.1.20 కోట్ల అంచనాలతో చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈసారి

మిగతా 2లో..

**- అధ్యాయనోత్సవాలకు ఏర్పాట్లు**
**- భద్రాద్రికి ఆధ్యాత్మిక శోభ**
**- భక్తుల కోసం ప్రసాదాలు సిద్ధం**
**- రూ.18 లక్షలతో లేజర్ షో**

# పకడ్బందీగా సర్వే నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి)

ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకుని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్‌లు రూపొందించాలని అధికారులకు ఎండి తెలిపారు. ప్రతి దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతి తెలిసేలా ఫోటో యాప్‌లో అప్‌లోడ్ చేయాలని డాక్యుమెంట్ల ప్రకారం యాప్‌లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలు లేదని ఎండి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాట నిలబెట్టుకుంటారా..?

(మొదటిపేజీ తరువాయి)

భూ యజమానులకు కూడా తెల్ల రేషన్ కార్డు ఉందన్న వాస్తవాన్ని ఈ ప్రభుత్వం గుర్తెరగాల్సి ఉంటుంది. పేదల ఖాతాల్లో రూ. 12వేల జమకు సంబంధించిన లబ్దిదారుల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను రూపొందించాల్సి ఉంది. విధి విధానాలు లేకుండా కొంత మంది ఖాతాల్లో జమ చేసి గందరగోళం తర్వాత ఈ పథకానికి తెర వేస్తే ప్రజల నుంచి ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే ఏడాది కాలంగా రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని రూ. 12వేలు ఒకే దఫా ఖాతాల్లో జమ చేయాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. మరో పక్క పేదల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ పథకం మరి కొంత కాలం పాటు వాయిదా వేశారన్న ప్రచారం కూడా జరుగుతుంది. ప్రభుత్వం ఏమి చేస్తుందో వేచి చూడాలి.

# స్ఫూర్తి నింపిన ప్రదర్శన, కవాత్

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిందన్నారు. ముఖ్యంగా యువతరం, మహిళలు పెద్ద సంఖ్యలో కదలి వచ్చారని ఆయన తెలిపారు. ప్రదర్శన, కవాత్ ఉద్యమ స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు బాటలు వేశాయని ఆయన తెలిపారు. ఖమ్మంజిల్లాకు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం ఉందని సురేష్ తెలిపారు. ఏడాది పొడవునా సిపిఐ శత వసంత సంబురాలను నిర్వహించనున్నామని ప్రతి గ్రామంలో సభలు, సమావేశాలు నిర్వహించి నాటి ఉద్యమ ఘట్టాలను, కమ్యూనిస్టు పార్టీ ఎదుర్కొన్న నిర్బంధాలు, సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తామని సురేష్ తెలిపారు. పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు జిల్లా సమితి పక్షాన సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా




**ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య**

**ప్రజాపక్షం/సుజాతనగర్:** కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్ర జెండా మాత్రమే అని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గరీబ్‌పేట గ్రామపంచాయతీలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల శత జయంతి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ పేద వాడికి, ఆటో డ్రైవర్‌కి, వ్యవసాయ కూలి, అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన గ్రామపంచాయతీ కార్మికులకు వారి హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండా మాత్రమే అన్నారు. 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విధంగానే ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీని తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇవ్వాలా మార్కెట్లో నిత్యం పెరుగుతున్న ధరలు కనుగుణంగా ఆటో విడి సామాన్ల ధరలు పెరుగుతున్న సందర్భంగా ఆటో డ్రైవర్లు కిరాయిలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీని ఉచిత ఫ్రీ బస్ పథకం ద్వారా వేలాదిమంది ఆటో డ్రైవర్లు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడతా ఉందన్నారు. ఒకపక్క ఫైనాన్స్ వారు గిరి గిరి వడ్డీ వ్యాపారస్తులు ఒకపక్క నిత్యం పెరుగుతున్న బియ్యం, నిత్య అవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో మోటార్ కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఇచ్చి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఆటో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రమేయం ప్రభుత్వమే చెల్లించాలని, ఆటో కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇందరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత ఆటో మోటార్ కార్మికులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, సహాయ కార్యదర్శి బాబు జానీ, గరిబ్‌పేట సిపిఐ నాయకులు చిత్తారి మలుసూర్, బినబోయిన రాంబాబు, నున్న లక్ష్మయ్య, పుల్లయ్య, సీతారాములు, బీరబల్లి వీరభద్రం, రాకేష్, సందీ, వీరభద్రం, వెంకట్, వెంకన్న పాల్గొన్నారు.

# నేడు ఎన్‌డి పార్టీల కలయిక

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలకు దాదాపు రాష్ట్ర స్థాయి నాయకత్వమంతా ఖమ్మంజిల్లా నుంచి ఉండడం గమనార్హం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉమ్మడి ఖమ్మంజిల్లాకు చెందిన కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సాధినేని వెంకటేశ్వరరావు, పోటు రంగారావు లు కూడా ఖమ్మంజిల్లాకు చెందిన వారే. చీలిక పార్టీలను బలహీనపరుస్తుందని రెండు పార్టీలు పలు దఫాలు చర్చించిన తర్వాత ఐక్యమై సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీగా కొనసాగాలని కేంద్ర కమిటీలు నిర్ణయించాయి. ఈ సభకు దర్శన్ సింగ్ ఖట్కర్ తో పాటు వై. సాంబశివరావు, చలపతిరావు, ప్రసాద్, గోవర్ధన్, ఆవునూరి మధు, ఝాన్సీ, సంధ్య తదితరులు హాజరుకానున్నారు.

# ఊపందుకున్న ముక్కోటి పనులు

(మొదటిపేజీ తరువాయి)

రూ.18 లక్షల వ్యయంతో లేజర్ షో నిర్వహించనున్నారు. ఏకాదశిని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు చేరుకునే అవకాశం ఉందనే అంచనాలతో లడ్డూ ప్రసాదాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ టిక్కెట్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఆఫ్‌లైన్ టిక్కెట్లను సైతం భక్తుల కోసం అందుబాటులో ఉంచారు. ఈనెల 31 నుండి జనవరి 8వరకు స్వామివారి దశావతారాలు జరిగే మిథిలా స్టేడియం ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. 9వ తేదిన తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఉత్తర ద్వారానికి చేరుకునే అవకాశం ఉండటంతో పెద్ద ఎత్తున సెక్టార్లు ఏర్పాటు చేస్తున్నారు. భద్రాచలానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు చేరుకునే అవకాశం ఉండటంతో పర్యాటక, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇందులో భాగంగా పట్టణాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. మరో ప్రక్క ఐటిడిఏ ప్రాంగణంలో పర్యాటకులను ఆకర్షించేలా గిరిజన మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలో పలు ప్రాంతాలను పర్యాటకంగా తీర్చిదిద్దితున్నారు. ఈ ఏడాది భద్రాచలంలో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా లేజర్ షో నిలవనుంది.

# ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమీషనర్

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌ను పోలీస్‌కమీషనర్ సునీల్‌దత్ గురువారం సాయంత్రం సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమీషనర్‌కు ఎస్సై వెంకటేష్ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించిన స్వాగతం పలికారు. కమీషనర్ సునీల్‌దత్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించిన సిబ్బందితో మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతి స్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణాను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేయాలని అన్నారు. స్టేషన్ హౌజ్ మేనేజ్‌మెంట్ పోలీస్ స్టేషన్‌ను నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల బాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రోకార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏ విధమైన విధులు నిర్వహిస్తున్నారు పాత నేరుస్థుల నివాసాలను, కదలికలలు ఏ విధంగా గుర్తిసున్నారో ఎస్సై వెంకటేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం ఎస్సై, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా పేరు మార్పు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ఖాన్ ఖాన్ పేట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌ల పేరుతో ఉన్న బ్యాంక్‌లు గ్రామీణ బ్యాంక్‌లుగా 2025 జనవరి నుంచి మారుతున్నట్లు ఖాన్ ఖాన్ పేట మేనేజర్ రవికుమార్, చెన్నూరు మేనేజర్ ప్రసన్న కుమార్‌లు తెలిపారు. ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించడం జరిగిందని, జనవరి నుంచి పేరు మార్పుతో సేవలను అందిస్తున్నట్లు ఆయా శాఖ మేనేజర్లు తెలిపారు. బ్యాంక్ పేరు మారుతున్న తరుణంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు ఎలాంటి సేవలు అందవని పూర్తిస్థాయిలో సేవలు నిలిచిపోతున్నట్లు వారు పేర్కొన్నారు. ఫోన్ పే, గూగుల్ పే , నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు నిలిచిపోతాయని కావున వినియోగదారులు ఖాతాదారులు గమనించి సహకరించవలసిందిగా కోరారు. జనవరి ఒకటి నుంచి యధావిధిగా సేవలు అందుబాటులోకి వస్తాయని వారు పేర్కొన్నారు. చెన్నూరు, ఖాన్ ఖాన్ పేట పరిధిలో ఉన్న వినియోగదారులు సుమారు 40,000 మంది గమనించి సహకరించవలసిందిగా కోరారు.



# దేశ ప్రజలకు ఆదర్శప్రాయుడు మన్మోహన్‌సింగ్

**వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**

**ప్రజాపక్షం/ఏన్కూరు:** దేశ ఆర్థిక సంస్కరణ వేత్త దివంగత నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ దేశాధినేతలతో పాటు ప్రజలందరికి ఆదర్శప్రాయుడని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. ఏన్కూరు ప్రధాన సెంటర్‌లో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. ప్రధానిగా దేశ అభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఈ తరం యువతరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడా ధర్మారావు, లచ్చిరామ్‌నాయక్, చందమామ నర్సింహారావు, బొల్లెపోగు నర్సింహారావు, నన్నేఖాన్, శోభన్‌నాయక్, సాయిలు, నాగయ్య, రత్నాకరం, వరప్రసాద్ రాజు, బాబులాల్‌నాయక్, సామేలు, సబస్టిన్, రోహిత్‌సాయి, పంతగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ సీనియర్ నాయకుడు సత్యం మృతి



**- నివాళులర్పించిన భాగం, దండి, మౌలానా**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుగండ్ల సత్యం(92) అనారోగ్యంతో శుక్రవారం ఇంటి వద్ద మృతి చెందారు. మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మొహమ్మద్ మౌలానా మృతదేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే శత వసంత వేడుకలను పురస్కరించుకొని సీనియర్ కామ్రేడ్స్, జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన మెమొంటో, శాలువను కూమారుడు ఉప్పుగండ్ల ప్రభాకర్‌కు అందజేశారు. ఈ సత్కారానికి సత్యం ఆహ్వానితులైనప్పటికీ ఆయన అనారోగ్య పరిస్థితుల్లో హాజరులేకపోయినందున ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బహూకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు శంకరయ్య, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీలు పగిళ్ల వీరభద్రం, ఆరెంపుల సైదులు, వరంగల్‌క్రాస్‌రోడ్డు శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, ఆరెకోడుశాఖ కార్యదర్శి కొరివి వీరన్న, నాయకులు వెంపటి పూర్ణచంద్రరావు, కొలిచలం శ్రీను, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీల్లో మండల కేంద్రాల్లో సమ్మె నిర్వహించాలని పిలుపునిచ్చింది. సమ్మెలో భాగంగా శుక్రవారం రఘునాథపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా శింగు నర్సింహారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది బకాయి వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని తెలిపారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీల్లో పనిచేసే సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు చెల్లించాలి, ఇన్సూరెన్స్, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. చనిపోయిన, అనారోగ్యానికి గురైన కార్మిక కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పిట్టల మల్లయ్య, జి. రాందాస్, నారాయణ, మంగీలాల్, రాజగోపాల్, రాము, మధు, ఉపేందర్, ప్రవీణ్, ప్రభాకర్, శ్రీను, కళావతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# దేశం ఆర్థిక మార్గదర్శిని కోల్పోయింది

**-మన్మోహన్ సింగ్ మృతికి పలువురు నివాళి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక ఆర్థిక మార్గదర్శిని కోల్పోయిందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్ర పటానికి ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎంఎల్‌సిలు పోట్ల నాగేశ్వర రావు, బాలసాని లక్ష్మి నారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహోన్నత వ్యక్తి అని, అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చి పేదరికాన్ని నిర్మూలించడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి గొప్ప ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక శాఖ మంత్రిగా, ప్రధానిగా ఈ దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగండ్ల దీపక్‌చౌదరి, దొబ్బల సౌజన్య, యర్రపల్లి సంతోష్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, ముజాహిద్ హుస్సేన్, వడ్డెబోయిన నర్సింహారావు, వడ్డె నారాయణరావు, కార్పోరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్, మిక్కిలినేని మంజుల నరేందర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ విద్యార్థులను అభినందించిన హర్యానా గవర్నర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో పాల్గొన్న ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. స్వోర్ట్ యునివర్సిటీ ఆఫ్ హర్యానాలో నిర్వహిస్తున్న 51వ జాతీయ సైన్స్ ఫెయిర్‌లో రెజొనెన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు డి. శ్రీవల్లి, జి. గాయత్రిలు బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణ నుంచి పాల్గొన్న ఖమ్మం రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. సమాజంలోని సమస్యల పరిష్కారానికి నూతన ఆలోచనలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి చిన్న పిల్లల సంరక్షణకు దూర ప్రాంతాలలో, ఉద్యోగాలలో ఉన్న తల్లిదండ్రులు మానిటరింగ్ చేసుకునేవిధంగా రూపకల్పన చేసిన విద్యార్థులు శ్రీవల్లి, గాయత్రి, గైడ్ టీచర్‌లు హరికృష్ణ, ఎం. జ్యోత్స్నలను గవర్నర్ అభినందించారు. జాతీయ స్థాయిలో విజయం సాధించాలని గవర్నర్ ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని గవర్నర్ అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తమ పాఠశాల విద్యార్థులను అభినందించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# దొంగలు వస్తున్నారు.. జాగ్రత్త



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇటీవల కాలంలో ఖమ్మంలో దొంగల హడావుడి ఎక్కువైంది.క్రమం తప్పకుండా ఏదో ఒక ప్రాంతంలో దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. శ్రీనివాస నగర్ ప్రాంతంలో రాత్రులు ఇండ్లలో జొరబడేందుకు ప్రయత్నాలు చేస్తున్న వీడియో ఒకటి ఇప్పుడు హల్‌చల్ చేస్తుంది. గేట్లు తీసి లోనికి జొరబడేందుకు ప్రయత్నిస్తున్నట్లు సిసి కెమెరాల్లో రికార్డయింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గేట్లకు తాళాలు వేసి పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా రాత్రిపూట గస్తీలు ఏర్పాటు చేయాలని, తరచూ పోలీసులు తిరుగుతుంటే దొంగల సంచారం తగ్గుతుందని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# డ్రైనేజీ పూడ్చినందుకు ఐదువేలు జరిమానా



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** డ్రైనేజీ పూడ్చినందుకు స్థల యజమానికి ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ఐదువేలు జరిమానాను శుక్రవారం విధించారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 29వ డివిజన్ ప్రకాష్‌నగర్ మెయిన్ రోడ్డు పరుచూరి గోడౌన్ సమీపంలో జె. నాగేశ్వరరావు నిబంధనలకు విరుద్ధంగా డ్రైన్ పూడ్చి ప్లాట్ శుభ్రం చేస్తున్నాడు. స్థానిక శానిటరి జవాన్ సమాచారం మేరకు శానిటరి సూపర్‌వైజర్ సాంబయ్య సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి ఇంటి యజమానికి ఐదు వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా శానిటరి సూపర్‌వైజర్ మాట్లాడుతూ కార్పోరేషన్ పరిధిలో నిర్మాణ సమయంలో యజమానులు నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీలను పూడ్చి పక్క వారికి ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జవాన్లు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని-కొణిజర్ల మధ్య రాకపోకలు బంద్

**నేరడ వద్ద కూలిన బ్రిడ్జి**



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండల కేంద్రం నుంచి కొణిజర్ల వెళ్లే ప్రధాన రహదారి లో నేరడ వద్ద ఓ పురాతన కల్వర్టు శుక్రవారం ఉదయం కూలిపోవడంతో ఈ మార్గం గుండా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మార్గం గుండా నిత్యం గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అధికలోడుతో టిప్పర్ల ద్వారా మట్టి తోలకాలు జరుగుతున్నాయి.ఈ ప్రాంతాన్ని చింతకాని ఎస్సై నాగులమీరా పరిశీలించి వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఈ మార్గం గుండా రాకపోకలు సాగించవద్దన్నారు.ఈ సందర్భంగా సీపీఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు ఈ ప్రాంతాన్ని పరిశీలించి తక్షణమే మరమత్తులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.

# మన్మోహన్‌సింగ్‌కు ఘననివాళి



**ప్రజాపక్షం/చింతకాని :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి చింతకాని మండలం గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పించింది. ఈ సందర్భంగా మన్మోహన్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీ ఒర్సు వీరభద్రం మాట్లాడుతూ మన్మోహన్ ఎల్లప్పుడూ సామాజిక ,సంక్షేమం,దేశాభ్యున్నతికే ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు బండెల నాగార్జున,నాయకులు కూరపాటి రాము,వంగూరి రమేష్ పాల్గొన్నారు.

# మానవ హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షునికి సన్మానం



**ప్రజాపక్షం/కల్లూరుః** మానవ హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వినుకొండ శ్రీనివాసరావు దంపతులకు మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురంలోశుక్రవారం సాయంత్రం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులకు ఇబ్బందులు కలిగినట్లయితే అన్ని విధాలుగా సహకరిస్తామని, న్యాయపరంగా చట్టపరంగా సలహాలు, సూచనలు చేస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటామని సమాజంలో అనేకచోట్ల మానవ హక్కులకు ఇబ్బందులు జరుగుతుంటాయని అలాంటి వారు తమకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానికులు మర్సకట్ల డేవిడ్, బీరవెల్లి రామకృష్ణ, కందిమళ్ళ విజయ భాస్కర్, పుల్లారావు, సుందర్ రావు, సుదర్శన్, విష్ణు, అనిల్, చైతన్య, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు

**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా వివిధ పదవులు నలంకరించిదేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, భారత ఆర్థిక వ్యవస్థకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు సంతాపన్ని తెలిపారు. మన్మోహన్ సింగ్ మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి ఆత్మ కు శాంతి కలగాలని దేవుడిని వేడుకున్నారు. 1991 లో పీవీ ప్రభుత్వ ఆర్థిక మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణలు ఆయన నేతృత్వంలో రావడం వల్లే నేడు దేశ ఆర్థిక పరిస్థితి నిలకడగా ముందుకు సాగుతుందని 2004 లో దేశ ప్రధానిగా ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం విద్య హక్కు చట్టం తీసుకు రావడంతో పాటు 2008 లో అగ్ర రాజ్యాలు ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కొన్న తన దూర దృష్టి ఆర్థిక చాణిక్యలతో దేశాన్ని ముందు నడిపిన దీశాలి మన్మోహన్ సింగ్ అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం ప్రకటించారు.

### మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



మాజీ భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి నాగేశ్వర రావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మాజీ ఉప చైర్మన్ దేవరకొండ కిరణ్, మాదుగుల నాగరాజు, నరసింహారావు, కొమ్మిని నాగేశ్వరరావు, పత్తిపాటి మోహన్, దినేష్, గోపి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపాలిటీలో మా గ్రామాలను కలపండి



**ప్రజాపక్షం/కల్లూరు:** నూతనంగా ఏర్పాటు అయ్యే కల్లూరు మున్సిపాలిటీలో కిష్టయ్య బంజర, పుల్లయ్య బంజర గ్రామాలను విలీనం చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయికి ఆ రెండు గ్రామాల ప్రముఖులు వినతి పత్రం అందజేశారు. గతంలో నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేసిన కూడా అభివృద్ధి చెందలేదని, దాని వలన ఉపయోగం లేదని మునిసిపాలిటీలో విలీనం చేస్తే అభివృద్ధి పొందుతుందనే ఆలోచన, ఆశ ఉందని కనుక మా రెండు గ్రామాలను కల్లూరు నూతన మునిసిపాలిటీలో విలీనం చేయాలని కోరుతూ ఆయా గ్రామాల ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, తండు రాములు, కిష్టం శెట్టి కొండలరావు, బుర్రు వీరయ్య, వాడపల్లి శ్రీనివాసరావు, జంగం నరసింహారావు లతోపాటు తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్



**ప్రజాపక్షం/కల్లూరు:** ప్రముఖులు దేశానికి అవిశ్రాంతంగా సేవలందించిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ప్రముఖులు కొనియాడారు. కల్లూరు లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. పది సంవత్సరాలు పాటు దేశాన్ని పరిపాలించి అనేక సేవలను సేవలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి అనేక సలహాలు, సూచనలను ఇచ్చిన ఘనత ఆయనదేనని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కల్లూరు లోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించి దేశానికి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ రావు, మాజీ సర్పంచులు మోహన్, లక్కినేని కృష్ణ, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, మచ్చ వెంకటేశ్వరరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, బీరవల్లి మాధవరావు, యాస శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడు ఆరెంపుల సతీష్‌కు సన్మానం

**- ప్రత్యేక అభినందనలు తెలిపిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆరెంపుల సతీష్‌ను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో శుక్రవారం సన్మానించారు. దీనిని రాష్ట్ర కమిటీ, సారేపల్లి కొండల్‌రావు ఫౌండేషన్ సౌజన్యంతో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ వారి సహకారంతో జానపద కళాకారుల సంఘానికి చేస్తున్న సేవలను గుర్తిసూక్త తన ఆటపాటను గుర్తించి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వి రమణాచారి, సారేపల్లి ఫౌండేషన్ అధినేత కొండల్‌రావు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల చేతుల మీదుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి సుంచు లింగన్న, సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య, 33జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం పొంది గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన సతీష్‌ను ఏదులాపురం గ్రామ పెద్దలు దండి సురేష్, మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, ఓరుగంటి శేషగిరి, చెరుకుపలి భాస్కర్, వెంపటి సురేందర్, రామిడి రమేష్, గణపారపు వీరయ్య గ్రామ పెద్దలు, ప్రజలు, కళాకారులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సాగులో ఉన్న ప్రతి ఎకరాకు భరోసా అందించాలి



**ప్రజాపక్షం/వైరా:** సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పంట పెట్టుబడి సహాయం, రైతు భరోసా అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి వైరా మండలం గొల్లెనపాడు గ్రామం రైతు మహాసభలో రాంబాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం అందించిన రైతుబంధు సాగులో లేని భూములకు ఇచ్చి ఉంటే అట్టి భూములకు రైతు భరరోసా నిలుపుదల చేయవచ్చు. కాని సాగులో ఉన్న భూములకు కోత విధించడం వలన రైతులకు, వ్యవసాయంకు నష్టం అన్నారు. ప్రభుత్వం రోజుకో రకంగా లీకులు ఇవ్వడం ద్వారా రైతులను గందరగోళంకు గురి చేస్తున్నారని అన్నారు. 31 రోజులుగా నిరహార దీక్షలో ఉన్న పంజాబ్ రైతు నాయకుడు జగ్జత్‌సింగ్ దాలైవాల ప్రాణాలు కాపాడాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాతో చర్చలు జరిపి రైతులు డిమాండ్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శినల్లమోతు వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కి కాంగ్రెస్ నాయకుల నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, దొడ్డా పుల్లయ్య, బిడికె.రత్నం, పొదిలి హరినాథ్, కోసూరి శ్రీను, పాలేటి నర్సింహారావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్,ఫణితి శ్రీను, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, మిట్టపల్లి శ్రీను, కన్నెగంటి హుస్సేన్, కర్నాటి హనుమంతరావు, కొల్లి రమేష్, పెద్దప్రోలు లక్ష్మయ్య, పోలా శ్రీను, ఏదునూరి శ్రీను(బుజ్జి), మరికంటి శివ, తోటకూర గోపి, ముత్యాల కోటేశ్వరరావు, కొమరనేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి నివాళి




**ప్రజాపక్షం/పాల్వంచ:** పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్నకు మన్మోహన్ సింగ్ అన్ని విధాల అర్హుడని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, పది సంవత్సరాల పాటు దేశ ప్రధానిగా సంకీర్ణ ప్రభుత్వాన్ని సమర్థంగా నిర్వహించారన్నారు. వారి హాయాంలోనే ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం తెచ్చారని తెలిపారు. అదే విధంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేఎస్‌పీ రోడ్డులోని కాంగ్రెస్ పట్టణ కార్యాలయంలో నందు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, జిల్లా ఐఎన్‌టియూసి అధ్యక్షులు ఎస్ఏ జలీల్, కాల్వ భాస్కర్, చింత నాగరాజు, పేటేటి నరసింహారావు, బానోత్ రామునాయక్, కొమ్రరాజు విజయ్, ఓలపల్లి రాంబాబు, శనగ రాంచందర్, సాంబయ్య, ఎస్టీ సెల్ నాయకులు బట్టు మురళి నాయక్, లక్ష్మణ్‌నాయక్, సుమన్ నాయక్, మైనార్టీ అధ్యక్షులు చాంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇజ్జగాని రవిగౌడ్, సమ్మెట అప్పారావు, నల్లమల సత్యం, ఆరుద్ర సత్యనారాయణ, శనగ రాంచందర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీను, మైనార్టీ నాయకులు ఇమ్మానుయేల్, రఫీ, చారీ, సేవాలాల్, మాలు నాయక్, కిలారు నాగ మల్లేశ్వరరావు, మైలారం గణేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ శశి, వైస్ ప్రెసిడెంట్ జక్కుల రాము, వైస్ ప్రెసిడెంట్ స్వాతిరెడ్డి, రూరల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బండి నాగరాజు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భార్గవ్, వస్ ప్రెసిడెంట్ ఓబిసి గందు భరత్, నూకలసతీష్, రాము, వేమా రాంబాబు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మురారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఆగని ప్రభుత్వ భూముల ఆక్రమణ..!

**-ఆక్రమణదారుల చెరలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు**
**-పట్టించుకోని రెవెన్యూ అధికారులు**





**ప్రజాపక్షం/వైరా:** వైరా రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. జిల్లా కలెక్టర్ సారో మీరు వైరాలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రత్యేక దృష్టి సారిస్తే కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల స్వాధీనంలో నుంచి విముక్తి కలుగుతుంది. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని తెలిసినా కూడా వైరా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే రెవెన్యూ అధికార యంత్రాంగం ఎందుకు మౌనం వీడటం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చింది. ఎక్కడ ఎలాంటి ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన సహించేది లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున భూములు ఆక్రమణకు గురయ్యాయని ఆ భూములను అన్నింటిని బయటికి తీస్తామని పదేపదే మంత్రులు చెబుతున్నారు. మంత్రులు మాటలు అధికారులకు పట్టవా, ప్రభుత్వ నిబంధనలు అధికారులకు వర్తించవా, మరి ఎందుకు వైరాలో రెవెనూయ అధికారులు భూముల ఆక్రమణ విషయంలో మౌనం వీడడం లేదు. వైరా రిజర్వాయర్ ప్రక్కన మల్బరి తోట పెంపకం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 5 ఎకరాల 20 కుంటల ప్రభుత్వ భూములను మల్బరి పెంపకానికి కేటాయించింది. కొన్ని సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైరాలోని మల్బరి పట్టు పరిశ్రమ కనుమరుగైంది. ఆ తర్వాత ఆ మల్బరి తోట క్రిందనున్న ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల వద్ద బందీ అయి ఉన్నాయని, పెద్ద ఎత్తున పలువురు తెలుపుతున్నారు. అసలు ప్రభుత్వం కేటాయించిన అప్పట్లో 5 ఎకరాలు 20 కుంలు ప్రభుత్వ భూమి ఇప్పుడు ఉన్నదా? ప్రస్తుతం ఉన్న మల్బరి తోట భూములు ఎంత? ఎంత భభూమి ఆక్రమణకు గురైంది? ఈ విషయంపై ఎందుకు వైరా రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేయడం లేదు. ఎవరు ఆధీనంలో భూముల ఉన్నాయనేది కూడా ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు. అసలు ప్రభుత్వ భూములు ఆక్రమణ పట్ల ఎందుకు అంత నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు వైరాలో ఆక్రమణకు గురవుతున్నాయి. గుట్టల సైతం రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. కాల్వలు సైతం ఆక్రమణకు గురవుతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద ఎత్తున కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు ఆక్రమణదారులు చెరలో ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వైరా రెవెన్యూ అధికారుల తీరుపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఎందుకు ప్రభుత్వ భూములు ఆక్రమణ అయితే సమాచారం తెలిసి మౌనంగా ఉంటున్నారు అనేది తెలుస్తుంది. ఒక పక్క మల్బరి పెంపకానికి కేటాయించిన స్థలం ప్రక్కనే ఆహ్లాదకర వాతావరణం అందించే వైరా రిజర్వాయర్ ఆనుకోనుంది. ఈ మల్బరి తోట భూములను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆధీనంలోకి తీసుకొని రిజర్వాయర్‌కి వచ్చే పర్యాటకును ఆకర్షించుకునేందుకు ఇక్కడ ఒక సుందరమైన పార్క్‌ను ఏర్పాటు చేస్తే ఇంకా బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ రంగ ప్రవేశం చేస్తేనే రెవెన్యూ అధికారుల పనితీరు బయటకు వస్తుందని పలువురు బహిరంగంగానే తెలుపుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు



**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** కొత్త కొండాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 25 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని కొనేవారు లేక, రైతులను పట్టించుకునే వారు లేకుండా పోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు ఒకటి రెండు లారీలు మాత్రమే ధాన్యం ఎగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక మణుగూరు కొత్త కొండాపురం ప్రాంతంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 5వేల పైచిలుకు బస్తాల ధాన్యం ఉన్న నేటికీ ఎత్తలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా రైతుల వద్ద హమాలీలు కూడా చేతివాటం చూపెట్టడం ప్రదర్శిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ నేపద్యంలో సొసైటీ అధికారుల పనితీరు కూడా చాలా ఇబ్బందికరంగా మారుతుందని, రైతులు మొన్నటివరకు బస్తాల కొరత, లారీల కొరత, హమాలీల కొరత ఉండేదని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం రైతుల సమస్యల పరిష్కారాలకు ఇంకెన్నాళ్లు పరిష్కరిస్తారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా రైతాంగ సమస్యలపై సంబంధిత సివిల్ సప్లై అధికారులు కూడా పట్టించుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడ్డ రైతులకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించకపోతే చివరికి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఏదో ఒక్క ధరకు మధ్య దళారులకు అమ్ముకునేందుకు బ్రోకర్లు చేరి రైతులను ప్రేరేపిస్తున్నారు. రేయనక పగలనకా కంటికి రెప్పలా కాపాడుకున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం ఎండకు ఎండి మంచుకు తడిసి ముద్దయి పోతుందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ప్రభుత్వ సంబంధిత అధికారులు కొనుగోలు చేసి రైతులను ఆర్థిక పరిస్థితుల నుంచి కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు

**- ఈ జిల్లా నీళ్లను తరలించడం సరైంది కాదు**
**- సిపిఎంబ జిల్లా కార్యదర్శి మచ్చా**




**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధి కోసంప్రణాళికా బద్ధంగా ఉద్యమిస్తామని సిపిఐ(ఎం) జిల్లా నూతన కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక చందర్ రావు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లాకు వారివల్ల ఉపయోగం శూన్యం అన్నారు. వారి పర్యటన జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి ఎక్కువైందన్నారు. ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి ఇక్కడి గోదావరి జలాలను ఇతర జిల్లాలకు తరలించుకుపోవడం సరైంది కాదని, ఇది ముమ్మాడికీ జిల్లా ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఇక్కడ లభించే సహజ వనరుల్లో మొదటి ప్రాధాన్యత ఈ జిల్లాకే దక్కాలన్నారు. లేదంటే ఉద్యమించేందుకు వెనుకడగు వేయబోమన్నారు. రామాలయం అభివృద్ధితో పాటు కరకట్ట పునర్మించాలని, అభివృద్ధితో నిర్వాసితులు అవుతున్న స్థానికులకు నష్టపరిహారం చెల్లించాలని, ముంపు నుండి పట్టణాన్ని రక్షించాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలు తెలంగాణకు తెస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాన్ని నిలుపుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంబి నర్సారెడ్డి, గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సున్నంగంగ, వైవి రామారావు, సంతోష్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టోకెన్ సమ్మెను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల రెండు రోజుల టోకెన్ సమ్మెను ఏఐటియూసి పిలుపునిచ్చిందని అన్నారు. టోకెన్ సమ్మెలో ప్రధాన డిమాండ్స్ అయినటువంటి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, రూ 26వేలు ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకర్యం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు దీకొండ మల్లేష్, రేసు సురేందర్, పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు పరమ ప్రభుదాస్, పంచాయితీ కార్మికులు భూషణం, కుమారి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని చెప్పిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పేద కుటుంబంలో మహిళలందరికి ఈ పథకం అమలు చేయాలని దీని అమలు విషయంలో ప్రజలకు పలు అనుమానాలు వున్నాయని ఈ పథకం అమల జరిపే విధి, విధానాలు తెలియపరచాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాచట్టాన్ని అమలు చేయాలని, కార్మిక హక్కులు చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు పురుగుమందులు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, నిమ్మల మధు, కీసరి వెంకట్రావ్, లక్ష్మీ నరసయ్య, అమల, తిరుపతమ్మ, వర్షా శ్రీరాములు, గుగులోతు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపం



**ప్రజాపక్షం/పాల్వంచ:** పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, రాజకీయ దిగ్గజం, ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని, ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రపంచం వ్యాప్తంగా దేశానికి పేరు తెచ్చాయని తెలిపారు. ఈసందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో లాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అర్జునరావు, మాజీ ఎంపీటీసీ గణేష్, యువజన నాయకులు అభి, అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మణుగూరులో సిపిఐ శత వసంత వేడుక

**ప్రజాపక్షం/మణుగూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వసంత వేడుక నేడు మణుగూరులో జరగనుంది. ఇందులో భాగంగా రామానుజవరం గ్రామంలో పార్టీ కోసం పనిచేసిన అమర వీరుల శిలాఫలకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు తో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా ఆవిష్కరించనున్నారు. అనంతరం మణుగూరులో వంద జండాలతో రెడ్ షర్ట్ వాలంటీర్ల ప్రదర్శన నిర్వహించనున్నారు. అనంతరం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల కూనంనేని సంతాపం

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం గొప్పనాయకున్ని కోల్పోయిందన్నారు. వారు ఆర్థికశాఖా మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఆర్థికవేత్తగా, అధ్యాపకునిగా, రిజర్వ్‌బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యునిగా, ప్రతిపక్ష నాయకునిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపిఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించిన పేదళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. భారతమాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశరాజకీయాలకు తీరనిలోటని చెప్పారు.

# మహోన్నత నేత మన్మోహన్ సింగ్

**-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల**



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించి, ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన సింగ్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దేశ 14వ ప్రధాన మంత్రిగా పరిపాలన సాగించి, దేశంలో ఉన్నో అత్యున్నత పదవులు అలంకరించి, ఎన్నోపురస్కారాలు అందుకున్న గురువారం రాత్రి మరణించారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. మన్మోహన్ చిత్రపటానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రధానిగా, 1990వ దశలో ఆర్థిక మంత్రిగా మన్మోహర్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. 100రోజుల ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ప్రధాని పదవి కంటే ముందు దేశ ఆర్థికమంత్రిగా, ప్రణాళికగా సంఘం ఛైర్మన్‌గా, ఆర్‌బిఐ గవర్నర్‌గా విశిష్ట సేవలు అందించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్‌లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు. మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయ పడాలని అన్నారు. ఈసమావేశంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్‌డిఎం ఆకోర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ ఛైర్మన్ సాదం రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, వై వెంకటేశ్వర్లు, కాల్వ భాస్కర్‌రావు, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కందుకూరి రాము, ఎస్‌కే చాంద్ పాషా, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, హెచ్ మధు, గంధం నర్సింహారావు, జాలే కరుణాకర్‌రెడ్డి, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, భాషాబోయిన అశోక్, ఎస్‌కే బాషా, మస్నా శ్రీనివాస్, బండి నాగరాజు, గుగులోత్ బాలు, భూక్యా రాములు, జర్పుల లింగ్యానాయక్, కటుకూరి శేఖర్, ఎస్‌కే అజారుద్దీన్, దేవా, గంగపురి శేఖర్, జక్కుల రాము, నగేష్, మరి వెంకన్న, అజిత్, భగ్య, బి మధు, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో మన్మోహన్‌సింగ్‌కు జర్నలిస్టుల నివాళి

**ప్రజాపక్షం/కూసుమంచి :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల కూసుమంచి జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నివాళులు అర్పించారు. కూసుమంచి మండలం కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో కూసుమంచి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ



పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు. జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గరిణె నాగేశ్వరరావు, సంతోష్ కుమార్, ఇరుగు శ్రీనివాస్,కొమ్ము ప్రభాకర్,వెంకటేశ్వర్లు, గోవిందా వెంకట్, మోహన్ రావు, వెంకట్ రెడ్డి, కొమ్ము ప్రసాద్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ. ఖలీమ్, బానోతు శ్రీనివాస్, బానోతు రాములు నాయక్, రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించి, ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన సింగ్ మాజీ జెడ్‌పిటిసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్‌గాంధీ, పినపాక నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణిలు అన్నారు. దేశ 14వ ప్రధాన మంత్రిగా పరిపాలన సాగించి, దేశంలో ఉన్నో అత్యున్నత పదవులు అలంకరించి, ఎన్నోపురస్కారాలు అందుకున్న గురువారం రాత్రి మరణించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. మన్మోహన్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రధానిగా, 1990వ దశలో ఆర్థిక మంత్రిగా మన్మోహర్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. 100రోజుల ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ప్రధాని పదవి కంటే



ముందు దేశ ఆర్థికమంత్రిగా, ప్రణాళికగా సంఘం ఛైర్మన్‌గా, ఆర్‌బిఐ గవర్నర్‌గా విశిష్ట సేవలు అందించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్‌లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు. మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయ పడాలని అన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సికె న్యూస్ రిపోర్టర్ విజయ్‌కు పితృవియోగం



**ప్రజాపక్షం/ తల్లాడః** తల్లాడ మండల సికే న్యూస్ రిపోర్టర్ కొత్తపల్లి విజయ్ తండ్రి కొత్తపల్లి సుందరయ్య(57) శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు. ఉదయం గుండెపోటు రావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ తుదిశ్వాస విడిచారు. సుందరయ్య తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు పంచాయతీ కార్మికుడిగా పనికి వెళ్లే ఆయనకు గత మూడురోజుల క్రితం అస్వస్థతకు గురికావడంతో ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స అందించారు. మరోసారి అస్వస్థతకు గురికావటంతో ప్రాణాలు విడిచారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే సుందరయ్య మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించారు.

## మన్మోహన్ సింగ్‌కు నివాళి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** భారతదేశ ఆర్థిక వ్యవస్థను, దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భజన ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో మన్మోహన్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రధానిగా, 1990వ దశలో ఆర్థిక మంత్రిగా మన్మోహర్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. 100రోజుల ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ప్రధాని పదవి కంటే ముందు దేశ ఆర్థికమంత్రిగా, ప్రణాళికగా సంఘం ఛైర్మన్‌గా, ఆర్‌బిఐ గవర్నర్‌గా విశిష్ట సేవలు అందించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్‌లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు. మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయ పడాలని అన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు రవి ప్రసాద్‌కు సన్మానం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల కేంద్రమైన బూర్గంపాడులో అంబేద్కర్ కాలనీకి చెందిన కళాకారుడు తోలక రవి ప్రసాద్‌కు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి, సత్కరించి అవార్డును అందజేశారు. శుక్రవారం సిద్దపేట జిల్లా హుస్నాబాద్‌లో ఐదు జిల్లాల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు సన్మానించి అవార్డు ప్రకటించారు. మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా తోకల రవి ప్రసాద్‌ను సన్మానించి అవార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన ఉత్తమ ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు.

## పెండ్యాలకు కొత్వాల పరామర్శ



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** ఇటీవల అనారోగ్యానికి గురైన చికిత్స పొందుతున్న పాల్వంచ వర్త సంఘం అధ్యక్షులు పెండ్యాల కృష్ణమూర్తిని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. శుక్రవారం గట్టాయిగూడెంలోని ఆయన స్వగృహంలో పెండ్యాలను కలుసుకొని జబ్బు వివరాలను, చికిత్స విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు యర్రశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, జర్పుల లింగ్యానాయక్, స్టోర్ రామారావు, పాల్గొన్నారు.

## రేపటి నుండి జనవరి 5 వరకు నెహ్రూ క్రికెట్ కప్ పోటీలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈనెల 29 నుండి జనవరి 5వ తేది వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైధానంలో నెహ్రూ క్రికెట్ కప్ పోటీలు నిర్వహించున్నట్లు నిర్వాహకులు బాలయోగి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతో పాటు పలువురు మాట్లాడుతూ ఈ పోటీల్లో మొత్తం 21 జట్లు పాల్గొంటున్నాయని అన్నారు. గత29 సం.లుగా నిర్విరామంగా ఈ పోటీలు జరుగుతున్నాయని, ఎంతో మంది ఈ నెహ్రూకప్ ద్వారా స్పూర్తి పొందారని చెప్పారు. పట్టణానికి చెందిన జాతీయ క్రికెట్ క్రీడాకారిణి గొంగటి త్రిష నెహ్రూ కప్ ద్వారా స్పూర్తి పొందినటు తెలిపారు. క్రికెట్ క్రీడా కారులు, అభిమానులు పోటీలను ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు శ్రీధర్, శ్రీనివాస్, సదానందం, నాగార్జున, సురేష్, విద్యాసాగర్, ప్రదీప్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం అవనతం

**ప్రజాపక్షం/భద్రాచలం :** భారత మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త డా.మన్మోహన్ సింగ్ మృతిని పురస్కరించుకుని ఏడు రోజుల సంతాప దినాల్లో భాగంగా ఐటిడిఏ ఆవరణలో జాతీయ పంతాకన్ని అవనతం చేశారు. ఈ మేరకు ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఏడు రోజుల సంతాప దినాల్లో భాగంగా జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఐడిఓసి కార్యాలయంలో కూడా జాతీయ పతాకాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల మేరకు అవనతం చేశారు.